www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 2 జులై 2023

5

తూర్పుగోదావరి



'గ్రామ పెద్ద సత్తా చాటి చెబుదాం'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తాడేపల్లిలో నిర్వహించనున్న 'గ్రామ పెద్ద సత్తా చూపిద్దాం' కార్యక్రమానికి పార్టీలకతీతంగా రాష్ట్రంలో సర్పంచ్‌లు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా, సర్పంచుల హక్కులను సైతం ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులను సైతం పక్కదారి పట్టించడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. నిధులు లేక గ్రామాభివృద్ధి కుంటు పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హక్కులు, నిధులు కోసం సంఘం ఆధ్వర్యంలో ఈనెల 3న కమిషనర్ కార్యాలయం ముట్టడిని నిర్వహిస్తున్నామన్నారు. దీన్ని విజయవంతం చేయాలన్నారు.

సర్దుబా(పో)టు


- అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారిపై మరింత ఆర్థిక భారం
- జిల్లాపై నెలకు రూ.28 కోట్లకు పైగా వడ్డన

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యుత్ వినియోగదారులకు బిల్లుల షాక్ తగులుతోంది. గతంలో వినియోగించిన విద్యుత్‌కు ట్రూ అప్ ఛార్జీల పేరుతో చేస్తున్న వసూళ్లు ఆందోళనకు గురి చేస్తున్నాయి. రాబోయే నాలుగేళ్ల పాటు ఈ వసూలు జరుగుతోందని చెప్పటంతో సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యుత్ ఉత్పాదన వ్యయం, కొనుగోలు ధరల వ్యత్యాసాన్ని గతంలో ట్రూఅప్ పేరుతో ఏడాదికి ఒకసారి లెక్కించి వసూలు చేసేవారు. కొత్త నిబంధన ప్రకారం ఇకపై ఏ నెలకు ఆ నెల విద్యుత్ బిల్లుతో కలిపి వసూలు చేస్తున్నారు. ట్రూ అప్ ఛార్జీల కింద 2014లో వాడుకున్న కరెంటుకు యూనిట్‌కు 20పైసలు, 2021మేలో వాడిన విద్యుత్తుకు యూనిట్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్‌లో వినియోగించిన కరెంటు యూనిట్‌కు 40 పైసలు కలిపి 80 పైసలు వసూలు జరుగుతోంది. తాజాగా ఏ నెలకు ఆ నెల కరెంటు బిల్లులో కలిపి రాబట్టుకోనున్నారు. దీని వలన ఉమ్మడి జిల్లాలోని వినియోగదారులపై నెలకు రూ.28కోట్లకు పైగా భారం పడనుంది.

జిల్లాలో రోజుకు 20 మిలియన్ యూనిట్ల వినియోగం

ఉమ్మడి జిల్లాలో 19.16లక్షల విద్యుత కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో గహాలకు 16.23 లక్షల గహాల కనెక్షన్లు ఉన్నాయి. వీటితోపాటు, వాణిజ్యం, వరిశ్రమలు, తాగునీటి కనెక్షన్లు, వీధిలైట్లు తదితర కనెక్షన్లు 3.07 లక్షలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం రోజువారిగా 20 మిలియన యూనిట్ల విద్యుత వినియోగం జరుగుతోంది. అందులో 8 మిలియన్ యూనిట్ల వరకూ గహ అవసరాలకు వినియోగిస్తున్నారు. అంటే సుమారు 80 లక్షల యూనిట్ల విద్యుత్‌ను నిత్యం వాడుతున్నారు. ట్రూ అప్ చార్జీలు యూనిట్‌కు 20పైసల లెక్కన వసూలు చేస్తే రోజుకు రూ.16 లక్షల చొప్పున నెలకు సుమారు రూ.4.80 కోట్ల వరకూ భారం ఉంటుంది. యూనిట్‌కు 0.60 పైసలు చొప్పున లెక్కిస్తే రోజుకు రూ.60 లక్షల చొప్పున నెలకు రూ.12 కోట్ల మేర గహ వినియోగదారులు చెల్లించాల్సి వస్తుంది. సరాసరిన రూ.28కోట్ల మేర భారం పడుతోంది. ఒక వినియోగదారుడు నెలకు 300 యూనిట్లు విద్యుత్ వాడితే ట్రూ అప్ చార్జీల కింద యూనిట్‌కు 80 పైసలు చొప్పున రూ. 240 అదనంగా చెల్లించాల్సి వస్తోంది. వేసవి కాలం కావడంతో గడిచిన రెండు నెలలుగా వినియోగం భారీగా పెరిగింది. తాజాగా రూ.1000 పై బడి బిల్లులు జారీ అవుతున్నాయి.



కరెంటు బిల్లు కట్టలేమంటున్నారు

కరెంటు బిల్లులపై అద్దెకు ఉన్నవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భర్త చనిపోయారు. పిల్లలు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. నేను ఉండగా మరో పోర్షన్ అద్దెకు ఇచ్చి ఆ అద్దె సొమ్ముతో జీవనం సాగిస్తున్నాను. ఈ నెల కరెంటు బిల్లులు అధికంగా వచ్చాయి. అద్దెకు ఉన్న వారు గతంలో వాడిన కరెంటుకు తాము ఎలా చెల్లిస్తామని ప్రశ్నిస్తున్నారు. ఏమి సమాధానం చెప్పాలో అర్థం కావటంలేదు. ప్రభుత్వం ఈ విధంగా ఇబ్బందులకు గురి చేయటం సరైంది కాదు. పెంపుపై పునరాలోచించాలి.

- కె. నాగేశ్వరమ్మ ఆర్యాపురం

ఎవరో వాడుకున్న కరెంటుకు మాపై భారం

6 నెలలుగా ఇంటిలో అద్దెకు ఉంటున్నాము. ప్రతి నెలా 250 యూనిట్లు విద్యుత్ వినియోగిస్తున్నాము. రూ.800 నుంచి రూ.950 వరకూ బిల్లు వచ్చేది. ఈ నెల రూ.1,160 బిల్లు వచ్చింది. తొలుత వేసవి కాలం కావటంతో అదనంగా వాడామని భావించాం. కాని విద్యుత్ వినియోగం పెరగలేదు. మూడేళ్ల క్రితం ఈ ఇంట్లో ఎవరు అద్దెకు ఉన్నారో తెలియదు. ఇపుడు బిల్లులు చెల్లించనమడం అన్యాయం.

- జి.రాజేశ్వరి, కంబాల చెరువు

వైసిపిఅధికారంలోకొచ్చినప్పటి నుంచీ బాదుడు

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ ఛార్జీల వడ్డన పరిపాటిగా మారింది. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధన ధరలు, కొనుగోలు చేసే విద్యుత్ ధరల వ్యత్యాసాన్ని లెక్కించి ఆ లోటను భర్తీ చేసేందుకు ట్రూ అప్ ఛార్జీలు వసూలు చేస్తారు. కొన్నేళ్లుగా ఈ విధానం అమలులో ఉంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 నుంచి ఉన్న బకాయిలను లెక్కగట్టి 36 కంతులుగా విభజించి వసూలు ప్రారంభించింది. ఈ ఏడాది మార్చితో ఇది పూర్తయింది. తాజా నిర్ణయంతో మరోసారి షాక్ ఇచ్చింది.



ఎపిఇపిడిసిఎల్ ఎడిఇకి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ట్రూఅప్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - కొవ్వూరు

ట్రూఅప్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఎపిఇపిడిసిఎల్ ఎడిఇ సిపిఎం నాయకులు వనివారం ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు డి.రాధాకృష్ణ, పడాల గంగాధరరావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ నియంత్రణ మండలి కలిసి వివిధ రూపాల్లో ప్రజలపై విపరీతంగా భారాలు వేస్తున్నాయని విమర్శించారు. 2014లో వాడిన విద్యుత్‌పై యూనిట్‌కు 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్ యూనిట్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్‌లో వాడిన విద్యుత్ యూనిట్‌కు 40 పైసలు కలిపి మొత్తం ఒక యూనిట్‌పై 80 పైసలు వేసి వసూలు చేస్తున్నారన్నారు. ఇవి కాక కస్టమర్‌ఛార్జీలు, లేటు ఫీజులు, ఇంధన ఛార్జీలు అంటూ అనేక రూపాల్లో భారాలు మోపుతున్నారని విమర్శించారు. వెంటనే వీటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వేళాపాళా లేని విద్యుత కోతలను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జియో సైన్సెస్‌లో పట్టు సాధించాలి

ప్రజాశక్తి - రాజానగరం

జియో సైన్సెస్ విద్య, పరిశోధనల్లో విద్యార్థులు పట్టు సాధించాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ జియో సైన్సెస్ ఆధ్వర్యంలో డాక్టర్ డిఎస్ఎన్.రాజు అండ్ ఎంవిజి.సుబ్రహ్మణ్యం మెమోరియల్ లెక్చర్ సిరీస్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను శనివారం నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో రిజిస్ట్రార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జియోసైన్సెస్ విభాగాధిపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. హైడ్రోకార్బన్‌ల అన్వేషణలో మైక్రోపాలియోంటాలజీ అప్లికేషన్ నైపుణ్యంపై మెమోరియల్ లెక్చర్ సిరీస్‌ను నిర్వహిస్తున్నామన్నారు. జియో సైన్సెస్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమోరియల్ అవార్డులను అందజేస్తున్నామన్నారు. చెన్నయ్ ఒఎన్‌జిసి పూర్వ ఛీఫ్ జియోలజిస్ట్ డాక్టర్ ఎ.నల్లప్పరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ డిఎస్ఎన్.రాజు శాస్త్రరంగంలో అందించిన సేవలను ప్రశంసించారు. ఆయనతో ఉన్న అనుభవాలను, వృత్తి పరంగా చేసిన కృషిని ప్రస్తావించారు.. డాక్టర్ డిఎస్ఎన్.రాజు మెమోరియల్ అవార్డును అందుకుంటున్న విద్యార్థులు ఆయన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. జిఎస్ఐ మాజీ డైరెక్టర్ ఉండవల్లి రవికుమార్ ఆచార్య మహదేవన్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జియోసైన్సెస్ వారు నిర్వహిస్తున్న చక్కని కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులు కుడిపూడి శ్రీసంధ్య, చరిష్మానిధిలకు అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల, ఆచార్య వై.శ్రీనివాసరావు, డాక్టర్ కెవి.స్వామి, డాక్టర్ కె.శామ్యూల్ పీటర్, డాక్టర్ కె.సుధారాణి, డివి.తేజ, డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, డాక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల పట్ల వైసిపి ప్రభుత్వం వివక్ష

ప్రజాశక్తి-గోకవరం

రాష్ట్రంలో దళితులు పట్ల వైసిపి ప్రభుత్వం వివక్షత చూపుతోందని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గునిపె భరత్ అన్నారు. శనివారం గోకవరం ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై వివక్షత, అణిచివేత ధోరణిని ప్రదర్శిస్తుందన్నారు. దళితులకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా అమలయ్యే 28 పథకాలను ప్రభుత్వం నిలిపేసిందన్నారు. దళితులకు సీలింగ్ భూములు పంపిణీని పూర్తిగా మరిచిందన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఉన్నత విద్య కోసం విదేశాలకు ఇప్పటివరకూ ఎవర్నీ పంపించలేదన్నారు. దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. రాష్ట్రంలో దళితుల జీవనానికి రక్షణ కరువైందన్నారు. రాష్ట్రంలో ఉన్న దళితులందరూ వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో గునిపె భీమరాజు, కె.సంపత్‌కుమార్, జె.చిన్ని, పల్లా నరేష్, వి.పవన్, ఐ.బుజ్జి, జి.భాను, జి.బాల, సిహచ్.దావీదు పాల్గొన్నారు.

మహిళలకు చందన పింఛను అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

చందా నాగేశ్వర్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు ఇటీవల శాటిలైట్ సిటీ బి-బ్లాక్‌లో ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటా తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక నాయకుల ద్వారా ఒంటరిగా దుర్భర జీవనం సాగిస్తున్న మహిళలు సాగు ఈశ్వరి, మానుపాటి రంగమ్మల గురించి తెలుసుకున్నారు. వారికి ప్రతినెలా పింఛను ఇస్తానని తెలిపారు. అందులో భాగంగా శనివారం సాగు ఈశ్వరికి రూ.2,500, మానుపాటి రంగమ్మకు రూ.1000 అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దళిత, ప్రజాసంఘాల నాయకులు

దళితులపై దాడి నిందితులను అరెస్టు చేయాలి

హోం మంత్రికి దళిత గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గోకవరం మండలం తిరుమలాయపాలెంలో దళితులపై పోలీసులు, పెత్తందార్ల దాడిపై సమగ్ర విచారణ చేసి నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి శిక్షించాలని తిరుమలాయపాలెం దళిత పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఒక ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు రాజమహేంద్రవరానికి వచ్చిన హోం మంత్రి డాక్టర్ తానేటి వనితకు దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు వినతిపత్రాన్ని అందించారు. తిరుమలాయపాలెంలో నేటికీ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయన్నారు. దళితులను ఇప్పటికే అక్కడ ఉన్న అగ్రవర్ణ పెద్ద మనుషులు సాంఘిక బహిష్కరణ చేశారన్నారు. వారికి ఎలాంటి ఆహార పదార్థాలు, కూరగాయలు, నిత్యావసర సరుకులు అందకుండా కట్టడి చేశారని తెలిపారు. గ్రామంలో సెక్షన్ 30, 144 పేరుతో ఎవరినీ కలవకుండా పోలీసులు అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. బాధితులకు నిత్యావసరాలు అందించేందుకు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని, పోరాట కమిటీ ప్రతినిధులపై అక్రమంగా కేసులు నమోదు చేశారని తెలిపారు. ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్ ప్రత్యక్షంగా హాజరైతే గాని బాధితులకు సరుకులు అందించలేకపోయామన్నారు. బాధితులపైనే పోలీసులు కేసులు నమోదు చేశారని తెలిపారు. బాధితులు పెట్టిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ దమనకాండకు కారకులైన పెత్తందారులు, పోలీసు శాఖకు చెందిన ఎస్ఐ, సిఐ, డిఎస్‌పి, రెవెన్యూ సిబ్బందిపై అట్రాసిటీ కేసులు పెట్టాలని, గ్రామ బహిష్కరణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులపైనా, బాధితులకు అండగా నిలిచిన వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, బాధితులకు నష్ట పరిహారం ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అజ్జరపు వాసు, మద్రి బాబ్జి, జువ్వల రాంబాబు, టి.అరుణ్, కప్పల వెలుగుకుమారి, భానుచందర్, పతివాడ రమేష్, కాశి నవీన్‌కుమార్, ముసురుమర్తి ఆనంద్, కోరుకొండ చిరంజీవి, తాళ్ళూరి బాబూరాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష గ్రామసభలు ప్రారంభం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. ఈ సభల్లో 11 రకాల ధ్రువపత్రాలను మంజూరు చేసి లబ్ధిదారులకు అందిస్తున్నారు. **రాజమహేంద్రవరంలో** శనివారం నారాయణపురంలోని వాంబే కాలనీలో 1,4,5 సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష గ్రామసభ జరిగింది.మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ షర్మిల రెడ్డి, కలెక్టర్ మాధవీలతతో కలిసి హోం మంత్రి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జగన్ సిఎం పదవి చేపట్టిన నాటి నుంచి సంక్షేమ పాలనను అందిస్తూనే ఉన్నారన్నారు. కొన్ని సాంకేతిక, ఇతర కారణాల వల్ల పథకాలు అందని వారిని గుర్తించి వారికి పథకాలకు అవసరమైన ధ్రువపత్రాలను అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాన్నారు. 11 రకాల ప్రభుత్వ సేవల పత్రాలను అందిస్తారన్నారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే చేరేలా జగన్ వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చారన్నారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో తొలి రోజు 39 జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించామన్నారు. 45 వేల సేవలందించామన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నగరంలోని 96 సచివాలయాల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు. తొలి రోజు 8 సచివాలయాల్లో 2,500 మందికి టోకెన్లు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ సంగీత భవానీప్రియ, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్లు, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. **గోకవరం** మండలం మల్లవరంలో నిర్వహించిన సబలో ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దీన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. మల్లవరం గ్రామంలో 2,013 మందికి వివిధ ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలం గౌరీపట్నం గ్రామ సచివాలయం-1, 2 పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొనిన వివిధ ధ్రువీకరణ పత్రాలను అందించారు. ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుప్పాల దుర్గారావు, ఎంపిడిఒ కృష్ణరాజు, వైసిపి మండల నాయకులు కూచిపూడి సతీష్, జడ్‌పిటిసి సభ్యులు పొట్టి స్వర్ణలత పాల్గొన్నారు. **సీతానగరం** మండలం పురుషోత్తపట్నంలో తహశీల్దార్ సత్యనారాయణరాజు, కూనవరంలో ఎంపిడిఒ రమేష్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. పురుషోత్తపట్నంలో 1,049, కూనవరంలో 846 సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల ధవ పత్రాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, వైసిపి మండల కన్వీనర్ గంటా శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొండ్రపు ముత్యాలు, ప్రత్యేక అధికారి శ్రీనివాస్ జడ్‌పిటిసి సభ్యులు వెంకటలక్ష్మి, సర్పంచ్ ఏసమ్మ, ఉప సర్పంచ్ దేవపు పోశమ్మ తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం** మండలం చిట్యాల, భీమోలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వమించారు. ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొన్నారు. హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మొత్తంగా1,525 మందికి సర్పంచులు అన్నెపు వెంకటలక్ష్మి, నూతంగి సరోజిని ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అలందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ మల్లిబాబు, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సత్య గోవింద్, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, తహశీల్దార్ రవీంద్రనాథ్, నాయకులు దుంపల రాంపండు, దొరబాబు పాల్గొన్నారు. **కడియం** మండలం దుళ్లలో జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారు. తొలుత ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష స్పెషల్ ఆఫీసర్ సుజాత, సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, నాయకులు గిరిజాల బాబు, వై.స్టాలిన్, తాడాల చక్రవర్తి, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలం వేగేశ్వరం గ్రామం సచివలయం 1 పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో 519 మందికి వివిధ సర్టిఫికెట్లు అందించారు. సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, ఎంపిడిఒ వెంకటరమణ, డిటి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. తాడిపూడిలో జరిగిన కార్యక్రమంలో 170 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామా గోపాలం ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, తహశీల్దార్ టి.రాధిక, ఇఒపిఆర్‌డి వీరన్న తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమములో భాగముగా శనివారం నందిగంపాడు, చంద్రవరం గ్రామ సచివాలయాల్లో శిబిరాలు నిర్వహించారు. నందిగంపాడులో 194 మందికి, చంద్రవరంలో 510 మందికి సర్టిఫికెట్స్‌ను ప్రజాప్రతినిధులు అందించారు. **ఉండ్రాజవరం** మండలంలో ఉండ్రాజవరం, చివటం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రత్యేకాధికారి బి.బాలస్వామి పాల్గొన్నారు. ఉండ్రాజవరం సచివాలయంలో తహశీల్దార్ జి.కనకరాజు, చివటంలో ఎంపిడిఒ జివిఎస్‌కె.రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, ఉండ్రాజవరం సర్పంచ్ మెండే వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపూడిలో...



గోపాలపురం మండలంలో పత్రాలను అందిస్తున్న ఎంఎల్ఎ తలారి

కార్టూ'నిజం'



జీతం లేదురా... మొత్తం చెత్తపన్ను కింద రికవరీ చేశారు..!!

ఉత్సాహంగా డాక్టర్స్ డే

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శనివారం నేషనల్ డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల వైద్యులను సత్కరించారు. మరికొన్ని చోట్ల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. **రాజమహేంద్రవరం** జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డేను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మరణానికి చేరువైన వారిని కూడా తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయగలిగే శక్తి వైద్యులకే ఉందన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.హేమంతి మాట్లాడుతూ వైద్యుల సేవలు మరువలేని వన్నారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్స్ డే ను 1991 నుంచి ప్రతి ఏడాది జూలై 1న జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ సెక్రటరీ డాక్టర్ పిడుగు విజయభాస్కర్, ఎఎంఐ ప్రసిడెంట్ డాక్టర్ గురు ప్రసాద్, పలువురు వైద్యులు పాల్గొన్నారు. **పెరవలి** మండలం పెరవలి, కానూరు పిహెచ్‌సిల్లో వైద్యులను ఘనంగా సన్మానించారు పెరవలి పిహెచ్‌సిలో కమ్యూనిటీ హెల్త్ సూపర్‌వైజర్ తోట రమణమూర్తి ఆధ్వర్యంలో, వైద్యులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అనపర్తి కృష్ణవేణిలను సత్కరించారు. కానూరు పిచ్‌సిలో ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి .తేజశ్రీ డాక్టర్ కె. హేమరాజ్ లను పెరవలి లైయన్స్ క్లబ్ వారు సత్కరించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కోలా సీతయ్య నాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స క్లబ్ మాజీ అధ్యక్షులు అరుణకుమారి, మాజీ ఎంపిపి శిరిగినీడి శేషగిరిరావు, నాయకులు పాల్గొన్నారు. **నల్లజర్ల** ప్రభుత్వాసుపత్రి ఆవరణలో పిఎంపి అసోసియేషన్ ఆధ్వ ర్యంలో వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవత శాఖ మండల ఉపాధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు బోడిగడ్ల సీతారాం, పిహెచ్‌సి నూతన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.ప్రసాదరావు, పిహెచ్ఎన్ రాధాకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ సత్యనారా యణ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ దూబచర్ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు అధ్యక్షతన నిర్వహించారు. శ్రీ దుర్గా హాస్పిటల్ అధినేత డాక్టర్ బద్రి వీరశేఖరరావు, ఆర్ఎంపిలు గంటా వెంకటాద్రి, రేవాడి మురళీకృష్ణ, పోతులూరి వీరవెంకటకష్ణ కిషోర్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ క్లబ్ అధ్యక్షులు ఎ.శ్రీనివాసరావు కోశాధికారి ఎన్.వెంకటేష్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. **దేవరపల్లి** భాష్యం స్కూల్ విద్యార్థులు పలు ఆసుపత్రుల్లో వైద్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్స్ పి.పేరయ్యానాయుడు, షేక్ షబానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చాగల్లు** మండలంలో మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను నిర్వహించారు. హెల్త్ క్లీనిక్ వైద్యులు కె.ధనవర్ధన్‌ను సత్కరించారు. చాగల్లు, నేలటూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడి సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో డాక్టర్ ఆలపాటి సాంబశివరావు డాక్టర్ ఆలపాటి వెంకట కిషోర్. డాక్టర్ రవికిషోర్‌లను సత్కరించారు. **సీతానగరం** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పిహెచ్‌సి వైద్యులు ఎవికె.చైతన్య, యేసురాణిలను సత్కరించారు. చైర్మన్ పెదపాటి రమేష్‌బాబు, కంకటాల రమేష్, రేవతీ దేవి, నాగశ్వేత, మాధవి, శాంతి తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో వైద్యులకు సన్మానం

తెలుగు సాహిత్యానికి ఇనాక్ ఎనలేని కృషి

ప్రజాశక్తి - తాళ్లపూడి



తెలుగు సాహిత్య రంగానికి ఆచార్య కొలకలూరు ఇనాక్ అవిరళ కృషి చేశారని శ్రీ విజేత హై స్కూల్ హెచ్ఎం ప్రమోద్‌కుమార్ అన్నారు. ఇనాక్ 85వ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇనాక్ రచనలను విద్యార్థులకు పరిచయం చేశారు. రచనల ఆవశ్యకతను వివరించారు. ఇనాక్ రచించిన మునివాహనుడు అనే గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పరస్కారం లభించిందని మరో ఉపాధ్యాయుడు నరేష్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లి బాబు, కరుణ పాల్గొన్నారు.

పసలపూడిలో పలువురికి బూరుగుపల్లి పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పసలపూడిలో వివిధ కారణాలతో ఇటీవల మరణించిన వారి కుంటుంబాలను నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు శనివారం పరామర్శించారు. టిడిపి కార్యకర్త కంటిపూడి సూర్యనారాయణ, కొనకళ్ల పెదబాలాజీ తల్లి బంగరమ్మ, కోమట్లపల్లి కష్ణారావు కుమారులు వెంకటరత్నం, ధనరాజు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, చిట్టూరి సూర్యనారాయణ, తణుకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ బి.వెంకటరత్నం, కె.సొమేశ్వరరావు, కాకర్ల బాపయ్య, కాకర్ల సుబ్బారావు ఉన్నారు.

రాలని చినుకు.. కరెంటు షాకు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తొలకరి చినుకులు రాకపోవడంతో అన్నదాతల్లో కలవరం మొదలైంది. ఏరువాక పౌర్ణమి అనంతరం వర్షాలు పడడం ప్రతి సంవత్సరము పరిపాటి. ఈ ఏడాది జులై వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఖరీఫ్‌కు ప్రణాళికలు సిద్ధం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే జూన్ 1 నుంచి కాలువలకు నీరు విడుదల చేస్తోంది. రైతుల అవసరాలకు తగ్గట్లుగా ఎరువులు అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు రైతు భరోసా పథకం ద్వారా రైతులకు నగదు అందజేసింది. ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించడంలోనూ, బ్యాంకు రుణాలు అందించడంలోనూ కౌలు రైతులకు ప్రభుత్వం ఈ ఏడాది కూడా నిర్లక్ష్యం వెంటాడింది. గోదావరి ఆయకట్టులో నీటి లభ్యత ఉండటంతో అక్కడక్కడ సాగు మొదలైంది. ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా సుమారు 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతోంది. దీనిలో 65 వేలకు పైగా ఎకరాలు మెట్ట భూమిలో సాగుతుంది. అత్యధిక మంది రైతులు ఇప్పటికీ నార్లు వేయలేదు. మరోవైపు విద్యుత్ శాఖ అధికారులను నిర్లక్ష్యం వెంటాడుతోంది. నీటి లభ్యతను బట్టి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా సాగునీటి బోర్లకు 5 హెచ్‌పి 10 హెచ్‌పి మోటార్ల ఏర్పాటు చేసుకుని రైతులు జలవనరులను సద్వినియోగం చేసుకుంటారు. వ్యవసాయ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ సకాలంలో మంజూరు చేయడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఉన్నతాధికారులు దష్టి సారించి త్వరితగతిన కలెక్షన్లను మంజూరు చేయాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు.

అమ్మ ఒడి నగదు కోసం ఎదురుచూపులు

అమ్మ ఒడి పథకం నగదు కోసం లబ్ధిదారులు



ఎదురుచూస్తున్నారు. ఈ నెల 28న రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఒడి పథకం పేరుతో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేల చొప్పున జమ చేస్తున్నామంటూ అట్టహాసంగా ప్రారంభించింది. జులై ఒకటో తేదీ వచ్చిన జిల్లాలో అనేకమందికి ఎప్పటికీ నగదు జమ కాలేదు. దీంతో సమీపంలోని సచివాలయాలకు క్యూ కడుతున్నారు. అక్కడ వెల్ఫేర్ అసిస్టెంట్లను కలిసి ప్రాసెస్ స్టేటస్ అడిగి తెలుసుకుంటున్నారు. అక్కడి సిబ్బంది త్వరలో వస్తాయంటూ సమాధానం ఇవ్వడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. సాంకేతిక కారణాలు సైతం లబ్ధిదారులకు అర్హతను దూరం చేశాయి.

విద్యుత్ ఛార్జీలపై సర్వత్రా ఆందోళన

విద్యుత్ ఛార్జీల పెంపు వినియోగదారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. యూనిట్‌కు ఏకంగా 80 పైసలు చొప్పున పెంచడంతో అధికంగా కరెంట్ బిల్లులు వస్తున్నాయి. రాబోయే నాలుగేళ్ల పాటు ఈ విధంగానే వసూలు చేస్తామని ప్రకటించడం కలవరానికి గురి చేస్తోంది. పల్లెల నుంచి పట్టణాలకు ఉపాధి కోసం వచ్చే మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలు అద్దె ఇళ్లల్లో ఉండడం పరిపాటి. ఐదేళ్ల క్రితం వినియోగించిన కరెంటుకు తాజాగా అద్దెకున్న వారిపై విధించడం విమర్శలకు దారి తీస్తోంది. గతంలో ఎవరో వినియోగించిన విద్యుత్‌కు తాము ఎలా చెల్లిస్తామని ఇంటి యజమానులను ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు యజమానుల వద్ద కూడా సమాధానం లభించడం లేదు. మరోవైపు చిరు పరిశ్రమలకు సైతం ఈ నిర్ణయం శరాఘాతంగా మారింది. కుటీర పరిశ్రమలకు కొన్ని సంవత్సరాలుగా ప్రోత్సాహం లేకపోవడంతో కునారిల్లుతున్నాయి. కొన్ని మూతపడగా మరికొన్ని ఆర్థికంగా ఇబ్బందులు ఉంటున్నాయని యజమానులు చెప్తున్నారు. జిల్లాలో వ్యవసాయ రంగం తర్వాత ఆక్వా రంగం, పౌల్ట్రీ పరిశ్రమ తర్వాత స్థానంలో ఉన్నాయి. ఆక్వా రంగానికి రాయితీలు కల్పిస్తున్నప్పటికీ వివిధ కారణాల పేరుతో అర్హులకు సైతం ప్రభుత్వం కోత విధిస్తుంది. పౌల్ట్రీ రంగానికి రాయితీలు లేకపోవడంతో ఇప్పటికే ఆర్థికంగా ఆ రంగం కుదేలైంది. తాజా నిర్ణయం గోరుచుట్టుపై రోకలి పోటులా మారిందని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆందోళనలు

విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం గతంలో విద్యుత్ సంస్కరణలు అమలు చేసిన విషయం విదితమే. ఆనాటి పోరాటాల ఫలితంగా చంద్రబాబు 9 ఏళ్లు అధికారానికి దూరమయ్యారు. అభివద్ధి సంక్షేమం అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం సైతం కేంద్రంలోని బిజెపి విధానాలని ఏకపక్షంగా రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే విద్యుత్ ఛార్జీల పెంపు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. ఈ పోరాటంలో ప్రజా సంఘాలు, పౌర సంఘాలు, వివిధ పార్టీల మద్దతును కూడగడుతున్నాయి. ప్రజలకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్నా యి.

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి సెంటర్ జాతీయ రహదారిపై రావులపాలెం వైపు వస్తున్న లారీ డివైడర్ దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో సంఘటనా స్థలంలోనే మరణించాడు. పాలకోడేరు మండలం వేంద్ర గ్రామానికి చెందిన పాల నరసింహమూర్తి (65) గ్రామంలో ఉన్న కూతురును చూడటానికి వచ్చాడు. జాతీయ రహదారి డివైడర్ దాటి వెళుతుండగా లారీ ఢీకొని మృతి చెందినట్టు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వికెరాయపురం- మాధవపట్నం కెనాల్ రోడ్డులో శనివారం గుర్తు తెలియని సుమారు 50 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని వివరాలు తెలిసినవారు సిఐ కె.దుర్గాప్రసాద్‌కు 940796568, 9701626505 నెంబర్లలో సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

యువతి అదృశ్యం పై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

యువతి అదృశ్యంపై సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు వారి వివరాలు ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలు బంధువుల ఇంటిదగ్గర వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో శనివారం యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

భేటీ బచావోపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

నవర జెడ్‌పి ఉన్నత పాఠశాలలో వేట్లపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.ప్రశాంత్ అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావోపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం-1994, బేటీ బచావో, బేటీ పడావో నినాదంతో 8, 9, 10వ తరగతి బాలికలకు వివరించారు. బాలికల ఆరోగ్యం, పోషణ, బాల్య వివాహాల నివారణ, బాల్య వయస్సులో అబార్షన్లు, బాలికల చదువు, అభివద్ధి, సామాజిక భద్రత, రక్షణ, మొదలయిన అంశాలపై అవగాహన, సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సబ్ సెంటర్ల వద్ద, అంగన్‌వాడీ సెంటర్లలో మహిళలు, యుక్త వయస్సు అమ్మాయిలను సమావేశపరచి వారికి మహిళా సాధికారత, మహిళా ఆరోగ్యం, పోషణ, రక్షణ, సామాజిక భద్రత, వివాహ వయస్సు, కుటుంబ సంక్షేమం దిశ చట్టం మొదలయిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కష్ణారావు, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, ఎఎన్ఎం వీరమణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగిలోని తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైసిపిలో చేరినట్లు స్థానిక వైసిపి నాయకులు బూరెల వెంకటరాజు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పులప కూర చిన్నబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 20 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో శివాజీ గణేష్, ఉప సర్పంచ్ స్వర్ణ రాజు, గోవిందు, కాపవరపు శ్రీదేవి, వారా సూర్యకుమారి, మాస శ్రీనివాస్, నూకరాజు, దిమ్మల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎ.వేమవరం పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలోఏడు తాటాకిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ముందుగా ఒక ఇల్లు అంటుకోవడంతో చుట్టుపక్కల ఇళ్ళకు మంటలు వ్యాపించాయి. అగ్ని మాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసేంది. అగ్ని ప్రమాదానికి సమీపంలోనే పెట్రోల్ బంక్ ఉండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. పెట్రోల్ బంక్ లోకి మంటలు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి కారణం మానవ తప్పిదమే అని స్థానికులుచెబుతున్నారు. ఈ ప్రమాదంలో కమ్మసత్తి నాగరాజు, కమ్మసత్తి దుర్గ ప్రసాద్, నల్లపా గోగులు, కమ్మసత్తి ఏడుకొండలు, కమ్మసత్తి చిన్న కి చెందిన 5 ఇళ్లు అగ్నికి ఆహుతి అవ్వగా కట్టు బట్టలతో మిగిలారు. ఈ ప్రమాదంలో మరో రెండు ఇళ్ళు పాక్షికంగా మంటల్లో చిక్కుకొనగా అప్పటికే అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

నిత్యావసరాల అందజేత

రెడ్ క్రాస్ సభ్యులు లింగోలు పండు, తాతాజి లు రెడ్ క్రాస్ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణకు ఈ ఘటనను తెలియజేశారు. రెడ్‌క్రాస్ సభ్యులు ఈ ఘటనను కలెక్టర్‌కు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకి 20 కేజీలు డ్రై రేషన్ కిట్టు , ఒక టార్పాలిన్ , ఒక వంటసామాగ్రి కిట్టు (32 వస్తువులు), ఒక శానిటేషన్ కిట్టు లను మంత్రి పినిపే విశ్వరూప్ చేతులుమీదగా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పిన్నమరాజు శ్రీనివాస రాజు, సెక్రటరీ డా.పియస్ శర్మ, జాయింట్ సెక్రటరీ యమ కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు

గోకవరం : మండలలోని కామరాజుపేట శ్మశాన వాటికలో మండల పరిషత్ నిధులతో శ్మశానంలో చేపట్టిన అభివృద్ధి పనులకు శనివారం గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ, సర్పంచ్ అడపా వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కామరాజుపేట కాపుల వీధిలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, శ్మశానంలో వాటర్ ట్యాంక్ పనులు చేపట్టామన్నారు. రాజమంద్రపు సుబ్బారావు, గుల్లంపూడి నాగేశ్వరరావు శ్మశాన వాటిక సమస్యను ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఎంపిపి స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపికి, జడ్‌పిటిసికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మజ్జురి అప్పారావు, సింబోతుల అచ్చిరాజు, నాయకులు సుంకర వీరబాబు, దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు,.

ఘనంగా వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం స్థానిక చల్లావారి కళ్యాణ మండపంలో అధ్యక్షుడు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖ డాక్టర్ డాక్టర్ ఐవి.రావు, డాక్టర్ సిసిఎస్ శర్మ, డాక్టర్ వాడ్రేవు రవి, డాక్టర్ యమ్.బి.ఆర్ శర్మ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐవి రావు మాట్లాడుతూ, వైద్యులు సమాజంలో తమ వత్తి పట్ల మీ నిబద్ధతతో పని చేస్తూ, రోగులకు అన్నివేళాల అందుబాటులో ఉంటూ, అనేక సేవ చేస్తున్నారని తెలిపారు. ఈరోజుల్లో ప్రజలు అనేక కారణాల వల్ల, అనేక రోగాల బారిన పడుతున్నారని వారి సేవలు చేయడానికి ఎప్పటికప్పుడు ఈ రంగంలో నిష్ణాతులైన డాక్టర్లు పుట్టుకొస్తున్నారన్న విషయం గుర్తు చేశారు. ముంజునూరి విశ్వేశ్వరరావు, డాక్టర్లు టివి.బాలకృష్ణ, టివి.వైజయంతి, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ మూర్తి, డాక్టర్ సింధు, డాక్టర్ నరసింహవర్ధన్, డాక్టర్ రమణ మూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

నిరుపేద మధ్యతరగతి రోగులకు సకాలంలో వైద్యం అందించడంలో ప్రభుత్వ వైద్యుల పాత్ర చాలా కీలకమయ్యిందని లయన్స్ క్లబ్ నేత డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు అన్నారు. డాక్టర్స్ డేని పురస్కరించుకుని ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రి వైద్యులు కెఎస్ఎస్.శైలజ, చిన్నారావు, సౌజన్య, బాలతేజ, రఘుపతి, రమేష్, సురేష్, షబానాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎడి వి.ప్రసాద్, జెఎన్ఎస్ శ్రీనివాస్, కోట కల్యాణ చక్రవర్తి, ఆదిమూలం కనక విజయ్, కప్పల నాగభూషణం, ఊర రాజబాబు, తాళ్లూరి బాలాజీరావు ఉన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

ప్రజాశక్తి-కోటనందూరు

రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగుతోందని టిడిపి నాయకురాలు యనమల దివ్య అన్నారు. శనివారం పాత కొట్టం, కెఎస్.కొత్తూరు గ్రామాల్లో టిడిపి నాయకుడు షేక్ నవాజ్ జానీ ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను వింటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో యనమల కష్ణుడు, మోతుకూరి వెంకటేష్, గాడి రాజబాబు, అంకమరెడ్డి రమేష్, దంతులూరి చిరంజీవి రాజు, పోతల సూరిబాబు, భీమిరెడ్డి అప్పలనాయుడు, రుతల శ్రీనివాస్, బోడపాటి సత్యనారాయణ, నెమ్మది సత్యనారాయణ లెక్కల భాస్కర్, అల్లంపల్లి నరసింహమూర్తి, భీమిరెడ్డి అప్పలనాయుడు, లగుడు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు : పొన్నాడ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. శనివారం చొల్లంగిలో రెండో రోజు గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పొన్నాడకు పలుచోట్ల ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బూరెల వెంకటరాజు, ఎంపిపి సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, కాపవరపు శ్రీదేవి, వారా సూర్య కుమారి, శివాజీ గణేష్, మాసా శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, టిల్లపూడి నాగేశ్వరరావు, రేవు మల్లీశ్వరి, పోతుల రత్నకుమారి, అంకాడి అంజిబాబు, కొపనాతి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్, భూసారపు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

పాణింగపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మం డలంలో పాణింగపల్లి గ్రామం లో జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎంపిపి పంపన నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో వీధి దీపాలు సమస్య పరిష్కారం అయిందని జగనన్న కాలనీలో అన్ని సదుపాయాలు వేగంగా కల్పించామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు ఓబులనేని వరలక్ష్మి, గ్రామ సర్పంచ్ చీకట్ల సునీత, గోపాలం, మండల ఉపాధ్యక్షులు నీతి పుడి మధుబాల వెంకట్రావు , సొసైటీ అధ్యక్షులు వైట్ల అచ్యుత రామ ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ గొడితి నాగేశ్వరరావు రావు పంచాయతీ వార్డ్ సభ్యులు, గహసారథులు సచివాలయ కన్వీనర్స్, వాలంటీర్లు, తహశీల్దార్ వైద్యనాథ్‌శర్మ, గ్రామకార్యదర్శి సీతా రామయ్య తదితరులుపాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సు, లారీ ఢీ

గోపాలపురం : రెండు రోజులు గడవక ముందే చెక్‌పోస్టు సెంటర్ వద్ద ఆర్‌టిసి బస్సు, లారీ ఢీకొన్నాయి. రాజమహేంద్రవరం డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు జంగారెడ్డిగూడెం నుంచి రాజమహేంద్రవరానికి బయలు దేరింది.ఈ బస్సు గోపాలపురం చెక్‌పోస్టు వద్దకు చేరుకునే సరికి హైదరాబాదు నుంచి ఒడిశా వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారు.

వైసిపి పాలనలో దళితులపై పెరిగిన దాడులు

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టినప్పటి నుంచి దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని పలువురు అన్నారు. టిడిపి తరపున మండపేట తహశీల్దార్ వ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. వైసిపి నాయకుల తీరుతో దళితులపై దౌర్జన్యాలు దాడులకు గురవుతున్నారు. వీటన్నింటినీ అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలం ఎస్‌సి సెల్ అధ్యక్షులు సాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొత్తపేట

కండ్రిగ శివారు అల్లపల్లి వారి పాలెం నందు జెడ్‌పి నిధులు రూ.3 లక్షలతో సి సి రోడ్డు నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రములో ఎంపిపి మార్గాన గంగాధర్‌రావు, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడ పాటి రమా దేవీ పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. శనివారం స్థానిక 22వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ టి.రామ్‌కుమార్, వైస్ ఛైర్ పర్సన్ పిల్లి గణేశ్వరరావు, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ముక్కా దాలియ్య, మొండి మురళి పాల్గొన్నారు.

గోవిందరావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఆలమూరు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, పారిశ్రామిక వేత్త రెడ్డి గోవిందరావు సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర కమ్మ సంఘం అధ్యక్షుడు బెజవాడ వెంకట్రావు వ్యాఖ్యానించారు. గుమ్మిలేరులో రెడ్డి గోవిందరావు సంతాప సభను శనివారం జరిగింది. సభకు రాష్ట్ర జిల్లా స్థాయి కమ్మ సంఘం నాయకులు పలువురు హాజరై గోవిందరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి కమ్మ సంఘం నాయకులు కోటేశ్వరరావు, కమ్మ సంఘం డైరెక్టర్ వంటిపిల్లి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

'గాంధీ' విద్యాసంస్థల ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహాత్మా గాంధీ విద్యాసంస్థలు ప్రారంభించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు కళాశాల ప్రాంగణంలో సెక్రటరీ, కరస్పాండెంట్ పిఎస్.రాజు అధ్యక్షతన ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యా ర్థులకు ఉపకారవేతనాలను అందించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-ఆలమూరు

75వ ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 216ఎ జాతీయ రహదారి ఈతకోట టోల్ మేనేజర్ కెవివిఎస్ఎన్.రెడ్డి, ప్లాజా మేనేజర్ నెహెమ్యా ఆధ్వర్యంలో శనివారం చెముడు లంక ఎస్టిఎస్ఎన్ఎమ్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం చక్రవర్తి, అకౌంటెంట్ సురేష్, సేఫ్టీ మేనేజర్ రాజా, హెచ్ఒయు రవితేజ, ఐఎం.మేనేజర్ రాజా, హెచ్ఆర్ రమేష్, పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆలమూరు : పారా లీగల్‌గా నియమితులైన వారికి న్యాయసేవలతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సివిల్ కోర్టు జడ్జి డాక్టర్ దీపాదైవకృప అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌లో ప్రత్యేక శిక్షణా తరగతుల్లో ఆమె మాట్లాడారు. న్యాయసేవాధికార చట్టం 1987, నల్సా సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎపిపి ఆకుల శ్రీరాములు, బార్ అసోసియేషన్ సభ్యులు కె.నారాయణ రెడ్డి, కె.భీమశంకర రావు, అంగర సత్యనారాయణాచార్యులు, అంగర బిందు మాధవరావు, కె.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తాడిపర్రులో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఉండ్రాజవరం : మండలంలోని తాడిపర్రులో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపిటిసి మాజీ సభ్యులు కరుటూరి వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యానాం వార్తలు



డాక్టర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వైద్యులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - యానాం

జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్లను శనివారం ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు పులవర్తి శ్రీను మాట్లాడుతూ మనిషికి ప్రాణం పోసేది దేవుడైతే.. ఆ మనిషి ప్రాణాన్ని కాపాడేది డాక్టర్ అని అన్నారు. సమాజంలో డాక్టర్స్ వత్తి ఎంతో పవిత్రమైందన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దంగుడుబియ్యం సత్యనారాయణ, సతీష్ చంద్ర, చెక్కల అరుణ్ కుమార్, నిరంజన్, రామకష్ణ, రాజాబాబు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని మున్సిపాలిటీ, ప్రజా పనుల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం సిఎస్ఆర్ నిధులు సుమారు రూ.కోటీ 49 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో కామరాజ్ నగర్, జిఎన్ నాయుడు కాలనీ, మెట్టకూరు రాజరాజేశ్వరి నగర్, బెజవాడ గార్డెన్స్, నవాజ్ గార్డెన్స్ లేఔట్, దోబీ స్ట్రీట్, త్యాగరాయ వీధి, చిల్డ్రన్స్ పార్క్, పెదపూడి స్ట్రీట్ తదితర గ్రామాల్లో డ్రైనేజీలు, సిసి రోడ్లు, బిటి రోడ్లు వెయ్యనున్నట్టు తెలిపారు.

ఆలయ సముదాయ కమిటీ రద్దు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరిలో ఉన్న పలు ఆలయాల కమిటీలతో పాటు యానాంలో శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయ కమిటీని రద్దు చేస్తూ మద్రాస్ హైకోర్టు తీర్పునిచ్చిందని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. కమిటీ నియామకం నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని మద్రాస్ హైకోర్టులో ఎంఎల్ఎ అశోక్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రద్దయిన దేవస్థానం కమిటీ నుంచి వెంకటేశ్వర స్వామి వారి నగలు, భూములు, ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.